

ఉడిత్యాలలో ఉత్సహంగా బొడ్రాయి పండుగ

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో మహిళలు, ప్రజలు గ్రామస్తులు బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. రావి చెంబులో నీళ్లు పోశారుగత వంద సంవత్సరాల కింద ఏర్పాటుచేసిన బొడ్రాయి అభిషేక కార్యక్రమం చేశారు. అంతేకాదు బోనాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్‌లు ఉల్లి శరణ్య ,లక్ష్మీనారాయణ ఎంపీటీసీ భర్త శంకర్ నాయక్, కుమ్మరి వెంకటయ్య, విలేఖ యాదయ్య, ఆవుల నరసింహులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మత్తు..చిత్తు

- 'అల్ప్రాజోలమ్'తో ప్రాణాలు హరి
- గుట్టు చప్పుడు కాకుండా అల్ప్రాజోలమ్ డ్రగ్స్ దందా
- నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెంలో తయారీ కేంద్రం
- నెలకు 3.50 కోట్ల మత్తు పదార్థాల తయారీ
- ఆఫారీ శాఖ, పోలీసులకు తెలిసినా పట్టించుకొని పాలకులు
- కల్లులో కలిపి ప్రాణాలను హరిస్తున్న డ్రగ్స్ మాఫియా



అత్యంత ప్రవమాదకరమైన అల్ప్రాజోలమ్ వంటి మత్తు పదార్థాలను తయారు చేసే కేంద్రం బయట పడింది. నాగర్‌కర్నూల్ జిల్లా హౌదరాబాద్ కర్నూల్ రోడ్డుకు అత్యంత సమీపాన వట్టెంలోని ఓ వ్యవసాయ పొలంలో వెలుగులోకి వచ్చింది. ఇంటలిజెన్స్ నిఘా విభాగం వారు కన్నే రహస్యంగా నడుస్తున్న తయారి కేంద్రంపై దాడులు నిర్వహించి మాఫియా గుట్టు రట్టు చేశారు.ఇంత జరుగుతున్న అటు పోలీసులు గాని ఇటు ఆఫ్కారి శాఖ వారు కాని కనీసం చర్యలు తీసుకోలేదు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులుకు సైతం ముడుపు ఇస్తున్నట్టు తెలుస్తోంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం గ్రామంలో ఆరేండ్లుగా వ్యవసాయ పొలంలో ఆల్ప్రాజోలమ్ పదార్థాన్ని తయారు చేస్తున్నారు. డ్రగ్స్ తయారి దారయిన బంగారు హన్మంతురెడ్డి కేంద్రాన్ని నడుపుతున్నారు. ఆరేండ్లుగా నెలకు 3,50 కోట్ల విలువైనా పదార్థాలను తయారు చేసి ఉమ్మడి జిల్లాతో పాటు పక్క ప్రాంతాలకు సైతం పంపే వారు. దీన్ని కల్లులో కలుపుతారు. ఆల్ప్రాజోలమ్ ద్వారా ఏడాదికి 42 కోట్లను పంపాదిస్తారు. ఆరేండ్లలో 252



కోట్లను సంపాదిస్తారు. అనధికారికంగా ఇంతకంటే ఎక్కువే సంపాధిస్తారని తెలుస్తోంది. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఇంత జరుగుతుంటే అధి కారులు,ప్రజాప్రతినిధులు తెలియ కపోవడం విచిత్రంగా ఉంది.

ప్రమాదకరమైన మత్తు

ఈ మత్తు మందును తయారు చేసి కల్లులో కలిపి ప్రాణాలను హరిస్తున్నారు. గతంలో హైదరాబాద్, బెంగు ళూరు వంటి ప్రాంతాల నుంచి అతిరహస్యంగా తెచ్చేవారు. అతిసులభంగా తయారు చేయడమే గాక స్థానిక తయారు చేస్తే... రవాణా సమస్య ఉండదని అధికారులతో మేనేజ్ చేసి మత్తు మందును తయారు చేస్తున్నారు. బిజనపల్లి మండలం వట్టెం గ్రామంలో తయారు చేస్తున్న ఆల్ప్రాజో లమ్‌కు అందరి అండదండలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఆబ్కారీ శాఖ మంత్రి ఇలాఖలోనే ఇలా

కల్తీ మద్యంపై పదే పదే మాట్లాడే ఆబ్కారి శాఖ శ్రీనివాస్‌గౌడ్ ఇలాఖలోనే ఇలా జరగడం విడ్డూరం. ముఖ్యంగా నీరా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ఇటీవలే ప్రకటించారు. ఇప్పుడేమే కల్లులో కలిపే అత్యంత బయంకరమైన పదార్థాన్ని ఇక్కడ తయారు చేయడం చర్చనీయాంశం అయ్యింది. ముఖ్యంగా గతంలో కల్తీ కల్లువల్ల అనేక అనార్థాలు జరిగాయి. గతంలో మహ బూబ్‌నగర్ నుంచి కోడూరుగ్రామానికి చెందిన ఆశన్న (52),పాలమూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కలనీకి చెందిన విష్ణుప్రకాష్ (29), దొడ్డిలొని పల్లికి చెందిన రేణుక (40) ప్రాణాలను కోల్పోయిన ఘటనలున్నాయి. మరికొంత మంది పిచ్చోల్లుగా మారుతున్నారు. అల్ప్రాజోలమ్, క్లోరో హైడ్రేట్, డైజోపామ్ వంటి రసాయాన పదార్థాలతో పాటు యూరియా, కుంకుడు కాయలు, బియ్యం ఇలా అనేక పదార్థాలు కలిపి కల్లును తయారు చేస్తారు. ఇంతటి బయంకరమైన ప్రమాదకరమైన మత్తు పదా ర్థాల తయారు దారులపై ఎందుకు చర్యలు తీసు కోవడం లేదో చెప్పాలని పలుపార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



తయారీదారులపై చర్యలు తీసుకోవాలి

మనుషుల ప్రాణాలతో చెలగాట మాడే ఆల్ప్రాజోలమ్ వంటి మత్తు పదార్థాలను ఎందుకు నిషేధం చేయడం లేదు. జిల్లా కేంద్రానికి అతిసమీపంలో డ్రగ్స్ మాఫియ చెలరేగుతుంటే చోద్యం చూస్తున్నారు. కలెక్టర్లు,మంత్రులు నిత్యం ఇదే రహదారివెంట వెళ్లుంటారు. అయినా..వీరికి పట్టదు. ఇప్పటికైనా అధికారులు , నాయకులు స్పందించి వెంటనే బాద్యులను అరెస్టు చేయాలి. లేనిచో మహిళాగ్రహానికి గురికాక తప్పదు.

కందికొండ గీత, ఐద్వా రాష్ట్ర నాయకురాలు

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎస్పీ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

ఆటలు మానసిక ఉల్లాసంతోపాటు శరీరక దృఢత్వం బాగుంటుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నందు పోలీస్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ 2023 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతినిత్యం విధులలో నిమగ్నమైన సిబ్బంది అందరు మానసిక ఉల్లాసంతోపాటు శరీరక దృఢత్వనిస్తాయన్నారు. క్రమం తప్పకుండా ప్రతిరోజు వ్యాయామాయం వాకింగ్ లాంటివి చేయడం ద్వారా శరీరం గట్టితనంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది దృఢంగా ఉండడం ద్వారా వస్తున్న సమస్యలను మన విధిని సక్రమంగా నిర్వహించడానికి ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ శ్రీ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు మహేష్,, రమణా రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్లు, రిసర్వు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు మాట్లాడితే ప్రజలు సహించరు : ఎంపీపీ



నవ తెలంగాణ-మిడ్జిల్

జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు ఉంటూ దిగజారుడు రాజకీయాలు మాట్లాడడం పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి తగదని, జడ్చర్ల నియోజకవర్గం రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పై ఆరోపణలు చేయడం తగదని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాడియాల గ్రామ సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు స్వగృహంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి టిఆర్ఎస్ జిల్లా నాయకులు బాలు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2006 లో ఎంతో కష్టపడి జెడ్పీటీసీగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే కార్యకర్తలకు గాని మండల అభివృద్ధికి కృషి చేయని నాయకుడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. మిడ్జిల్ మండల ప్రజలు రాజకీయ బిక్ష పెడితే నేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినాడని కానీ మండల అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని ప్రశ్నించారు., కేవలం తన రాజకీయ లబ్దికోసం ఆరోపణలు తప్ప ఇంకేం లేవు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కోసం రాజీనామా చేయండి అని ప్రజలు కోరితే మొఖం చాటు వేసుకొని ఆంధ్ర నాయకులకు తొత్తులుగా ఉండి దొంగలాగా తప్పించుకున్న నీవు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి రాజీనామా లక్ష్మారెడ్డిపై ఆరోపణలు చేస్తావని విమర్శించారు. నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం పాటుపడుతున్న నాయకుడి పైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు .ఇంకోసారి పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరు అని రానున్న ఎన్నికల్లో జిల్లాలోనే భారీ మెజారిటీతో విజయం సాధించే నాయకుడు లక్ష్మారెడ్డి అని తెలిపారు. అల్లికల సమావేశంలో జైపాల్ రెడ్డి. సర్పంచ్ నారాయణరెడ్డి గోపాల్ ,జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెంచి ఆదుకోండి

- ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా



మహబూబ్‌నగర్ : ఆర్టీసీ కార్మికులకు వేతనాలు ఆదుకోవాలని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా కోరారు. ఆర్టీసీ కార్మికులకు జీతాలు పెంచాలని సొసైటీ తరపున ముఖ్యమంత్రి కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరి ంచాలని, జీతాలు సవరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి లోదూసుకుపోతున్నదని , అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ జీతాలతో ఆర్టీసీ కార్మికుల జీవన స్థితిగతులు దుర్భరంగా మారాయని, వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని జీతాలు పెంచాలని సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రకటన కోసం రాష్ట్రంలోని సుమారు మూడు లక్షల మంది ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. 8 గంటల నుంచి 14 గంటల వరకు ఎండ వాన ,రాత్రి పగలు తేడా లేకుండా పని చేస్తున్నారని, కార్మికుల డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట...



నవతెలంగాణ- రాజాపూర్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జడ్పీటీసీ మోహన్ నాయక్, యువనేత అభిమన్యు రెడ్డి అన్నారు. కుత్నేపల్లి గ్రామ పంచాయతీలోని బోడగుట్టతండాలో అండర్ డ్రైనేజీ కాలువకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జీడ్పీటీసీ మోహన్ నాయక్, యువనేత అభిమన్యు రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తండాల నూతన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తుందని జడ్చర్ల నియోజకవర్గంలోని గ్రామాలను కూడా శాసనసభ్యులు మాజీమంత్రి వర్యులు డా" సి. లక్ష్మారెడ్డి గారి ప్రత్యేక చొరవతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని జడ్పీటీసీ మోహన్ నాయక్, బి.ఆర్.ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు. రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి గ్రామ పంచాయతీలోని బోడగుట్ట తండాలో నూతనంగా నిర్మిస్తున్న100 మీటర్ల అండర్ డ్రైనేజీ కాలువకు ఎంపీటీసీ నిధులు ద్వారా మాజీమంత్రి వర్యులు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు సర్పంచ్ సేవ్యనాయక్ తో కలిసి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్, మోత్కుకుంట తండా సర్పంచ్ రవి నాయక్, యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, వార్డుమెంబర్స్ ప్రవీణ్, ధోలి బాయి, రాంసింగ్, కిష్ట్య, అజిమోద్దీన్, ఆవులమంద వెంకటేష్, వన్నె రాజు, పుల్లారెడ్డి, మంచాల నర్సింహులు, మోహన్ దాస్, లక్ష్మణ్, సోంలా, తెజ్య, సంతోష్, శ్రీనివాస్, నాజీమ్, సురేష్ గ్రామస్తులు ,నాయకులు, పాల్గొన్నారు.

నేడు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రాక

వీపనగండ్ల : మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన, మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమానికి, అదేవిధంగా రంగవరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం హాజరవుతున్నట్లు జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్, ఎంపీపీ కమలేశ్వరరావు తెలిపారు. రైతుబంధు మండలాధ్యక్షులు ఎత్తం కృష్ణ యాదవ్, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ వేరువేరుగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

బంగారు తెలంగాణ వట్టి బూటకం

- తెలంగాణలో రెండు పడకల గదులు శూన్యం
- ఆదివాసి బిడ్డలకు మంచినీళ్లు కరువు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కామెంట్స్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / తిమ్మాజీపేట

తెలంగాణలో ప్రజలందరి బతుకులు బంగారం అయ్యాయని కెసిఆర్ చెప్తున్న మాటలు చాలా హాస్యస్పదంగా ఉన్నాయి. బంగారు తెలంగాణ వట్టి బూటకంగా కనిపిస్తోంది. ఆదివాసి బిడ్డలకు తాగునీళ్లు ఇవ్వని దయనీయ పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్లు తప్ప తెలంగాణ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఆయన తిమ్మాజీపేటలో మీడియాతో మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు తప్ప పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు ఇవ్వలేదన్నారు.ఇంటింటికి మంచినీళ్లు అందిస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తిగా నిరర్థకం అయిందనీ విమర్శించారు.పాదయాత్ర మొదలుపెట్టిన ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుంచి నాగర్ కర్నూల్ వరకు ఏ గ్రామంలో చూసిన మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదనీ గుర్తు చేశారు. రూ. 42 వేల కోట్లతో చేపట్టిన మిషన్ భగీరత పథకం ద్వారా ఇంటింటికి నీళ్ళు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి బిడ్డలకు మంచినీళ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐటిడిఏ ప్రాజెక్టుల ద్వారా తవ్వినటువంటి బావులే ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి అన్నారు.మిషన్ భగీరథ పై టీఆర్ఎస్ నాయకులకు అనుమానం ఉంటే పాదయాత్ర పూర్తి చేసిన తర్వాత నాతో వస్తే ఆ గ్రామాలను చూయిస్తాను అని సవాల్ విసిరారు. పైపుల కమిషన్ల కోసమే మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చారు ప్రజలు ఆశించిన ఫలితం రావడం లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్డబ్ల్యూఎస్ ద్వారా అందించే బోరుబావులను కూడా మిషన్ భగీరథ గా మార్చి సక్రమంగా నీటిని సరఫరా చేయడం లేదనీ గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి చట్టంతో బిఆర్ఎస్ పెద్దలు గ్రామకంఠం భూములను హాంఫట్ చేస్తున్నారనీ విమర్శించారు. సామాజిక అవసరాల కోసం ప్రతి గ్రామంలో కేటాయించిన 30% గ్రామకంఠం భూములను పార్ట్ బి లో పెట్టుకొని బిఆర్ఎస్ పెద్దలు వారికి కావాల్సిన వ్యక్తుల పేరిట ధరణి లో ఎక్కించి తీసుకుంటున్నారనీ అన్నారు. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ వెళ్లిన వారి భూముల సమాచారం సేకరించి పార్టీ బీలో పెట్టి హైదరాబాద్ చుట్టు ఉన్న విలువైన భూములను హాంఫట్ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ప్లాట్లు చేసి రియల్ వ్యాపారం చేయడానికి భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటున్నది. పాదయాత్రలో నిరుద్యోగులు ఎదురొచ్చి మా కోసం మాట్లాడండి అంటూ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. విద్యార్థి నిరుద్యోగులు కొలువుల కోసం కొట్లాడితే కేసులు పెట్టి ఉద్యోగాలు రాకుండా ఈ ప్రభుత్వం చేస్తుందన్న భయంతో స్వేచ్ఛను కోల్పోయి బతుకుతున్నారు. చెంచుల జీవన ప్రమాణాలు పెంచడానికి నిజాం సమయంలో ఈ ప్రాంతంలో 1.40 లక్షల ఎకరాల భూములను కేటాయించారు వీటిపై ప్రభుత్వ పెద్దల కన్ను పడింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీసుకున్న కృష్ణ నీళ్ల ఈ ప్రాంతంలో ఉన్న బీడు భూములకు అభిషేక్ దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి కామెంట్స్ చేశారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి చూసి మాట్లాడాలని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు విడ్డూరంగా ఉన్నాయి .డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారని ఎంతమందికి ఇచ్చారు? అక్కడక్కడ నిర్మించి మీడియాలో చూపిస్తే సరిపోతుందా? ధరణి తీసుకొచ్చి చిన్న సన్న కారు రైతుల భూములు





కనిపించకుండా చేసింది నిజం కాదా?.ధరణిలో అసైన్డ్ ల్యాండ్స్ కనిపించకుండా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా?.ధరణిని ఒక బ్రహ్మ పదార్థంగా చూపించి ప్రజల భూములు కనిపించకుండా చేస్తున్నది కూడా అభివృద్ధేనా?ఇంటికి ఉద్యోగం ఇస్తానని ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదు. ఇతర రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్లు ప్రజలకు సబ్సిడీపై ఇస్తున్నారు.పాలమూరు- రంగారెడ్డిని పూర్తి చేస్తామని 40 శాతం కూడా పూర్తి చేయకుండా విఫలమైంది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?.ఇరిగేషన్ ప్రాజెక్టుల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా పనులు ఆగిపోతే... కాంగ్రెస్ నాయకుల వేసిన కేసుల వల్ల ఆగిపోయాయని చెప్పడం సమంజసమేనా?కాంగ్రెస్ నాయకుడు నాగార్జున రెడ్డి వేసిన కేసు ప్రాజెక్టులు ఆపాలని కాదు మిషన్ కొనుగోలులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని కేసు వేశారు.ముఖ్యమంత్రిని కలవనటువంటి ప్రగతి భవన్ తో ప్రజలకు ప్రయోజనం ఏంటి?నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయం ప్రారంభించడానికి సీఎం రావడం వల్ల ఈ జిల్లా ప్రజలకు ప్రయోజనం ఏమున్నది?

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళిత మూడు ఎకరాల పంపిణీ చేస్తారా?

డిసిసి అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నాగర్ కర్నూలు జిల్లాలో పది రోజులపాటు కొనసాగుతుంది. నీళ్ల నిధులు నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల ఉన్న గ్రామాలకు రావట్లేదు. నిధులన్ని దోపిడి చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. నియామకాల కంటే తీసేసిన కొలువులే కేసీఆర్ పాలనలో ఎక్కువగా ఉన్నాయి. నాడు పాలమూరు నుంచి కూలీల వలస వెళ్లేవారు నేడు మేధావులు సైతం వెళ్లాల్సిన దుస్థితి ఈ ప్రభుత్వంలో నెలకొంది.కెసిఆర్ పాలన అవినీతిమయంగా ఉందని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పుకున్నారు.దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేలు 30 శాతం లంచం తీసుకుంటున్నారని ఒప్పుకోవడమే ఇందుకు నిదర్శనం.బిఆర్ఎస్ అవినీతి పాలన అంతం చేయడానికే భట్టి విక్రమార్క పీపుల్స్ పాదయాత్ర కదం తొక్కుతున్నది.రాష్ట్రంలో మార్పు కోసం జరుగుతున్న యాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారనీ ఆయన అన్నారు

జూన్ 5న డీలర్ల నిరవధిక సమ్మె

- ఉచిత బియ్యం ఉద్యర కష్టం ఇక చాలు.
- ఈ ఉద్యర కష్టం మాకు వద్దు.
- దిక్కు లేక దివానాలవౌతున్నాం.
- 57 ఏండ్ల నుంచి ప్రభుత్వానికి ఉద్యరకష్టం చేస్తున్నాం : బాలానగర్ ఉమ్మడి మండలం జిల్లాల సంఘం అధ్యక్షుడు చెన్నారెడ్డి.

గత 57 సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి ఉద్యర కష్టం చేస్తున్నామన్నాం. బాలానగర్ మండల డీలర్ల సమస్యలు ఘోరంగా ఉన్నాయని తెలిపారు. జూన్ 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా డీలర్లు సమ్మెకు దిగుతున్నారని ఆయన వెల్లడించారు.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ ఉమ్మడి మండలంలో బాలానగర్లో 22 రేషన్ షాపులున్నాయి. రాజాపూర్ మండలంలో 18 రేషన్ షాపులు ఉండగా ప్రభుత్వం తమను గుర్తిస్తుందన్నారు. నాటినుండి నేటి వరకు ప్రభుత్వానికి ప్రభుత్వాలకు ప్రజలకు వారదలుగా పనిచేస్తున్నామని డీలర్ల సంఘం నాయకులు తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి .వైయస్ రాజశేఖర్ రెడ్డి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తమను గుర్తించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన అన్నారు. నాటి



నుండి ప్రజలకు వారదులుగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. రాష్ట్ర డీలర్ల సంఘం పిలుపుమేరకు జూన్ 5వ తేదీ నుంచి సమ్మెకు దిగుతున్నట్లు ఆయన తెలిపారు. నుండి నేటి వరకు ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ మా బ్రతుకులు మారడం లేదని ఆయన అన్నారు. కేవలం ఖాళీ బస్తాలతో కమిషన్ లేక అష్ట కష్టాలు పడుతున్నామని తెలిపారు. అద్దె చెల్లించలేక . హమాలీ ఖర్చులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు డీలర్లు తెలిపారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

సరుకులు ప్రజలకు సరఫరా చేస్తున్నాం



పేరుకే డీలర్ మనీ ఒకటవ తెదీ నుండి 15వ తారీకు వరకు సరుకులు ప్రజలకు సరఫరా చేస్తున్నామం.

చెన్నారెడ్డి,
మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు



ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన

రేవల్లి : ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు మండలంలోని తల్పునూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులు ఈ వేసవిలో లోతు దుక్కులు చేసుకున్నట్లయితే భూమిలో ఉన్నటువంటి కీటక అవశేషాలు నశించి పంటను తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ వానాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు తెలంగాణ సీడ్స్ లో అందుబాటులో ఉన్నవి అని సీడ్ ఆఫీసర్ తరుణ్ రెడ్డి చెప్పడం జరిగింది. భూసారాన్ని కాపాడేందుకు జీలుగా పిల్లి పెసర మొదలగు పంటలను సాగు చేసి 50శాతం పూత దశలో నేలలో కలియుండాలన్నారు. ఈ వానాకాలం వరి ముందస్తుగ జూన్ లో నారు పోసుకొని ఆగస్టు మొదటివారంలోగా నాట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరేందర్ రెడ్డి,ఎంపిటిసి కురుమతి రెడ్డి, రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ సురేష్,మండల రైతు బందు కోఆర్డినేటర్ నారాయణరెడ్డి,మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ,సీడ్ ఆఫీసర్ తరుణ్ రెడ్డి,ఏఈఓ అర్చన, మరియు రైతులు పాల్గొన్నారు.

మధుగని కృష్ణమ్మ కు ఘన నివాళ్లు

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మధుగని పెద్ద రాముడు సతీమణి కృష్ణమ్మ శుక్రవారం అకాల మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మేకల ఆంజనేయులు , బాల్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కృష్ణయ్య , మహబూబ్ పాషా మండల నాయకులు సంగి సంగి నేనిపల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి, మురళి సిహెచ్ వెంకటయ్య ఈశ్వర్ మురళి, ఆశన్న మృతురాలి పార్థీయదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియ లో పాల్గొన్నారు

గిరిజన తండాల్లో స్వయం పాలన

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాలకు స్వయం పాలన కొరకు గ్రామపంచాయతీ లు మార్చడమే కాకుండా సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి మండలములో పర్యటించి 3.34 కోట్ల రూపాయల అభివృద్ధి మనులకు శంఖుస్థాపన లు చేశారు. తూర్పు తాండా లో రు. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. చిట్యాల నుండి పడమటి తాండా వరకు రు. 43 లక్షల వ్యయంతో బీటీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. అనంతరం అచ్యుతాపూర్ నుండి చిట్యాల వరకు రు. 1.70 కోట్ల వ్యయంతో వేయనున్న బీటీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా అచ్యుతాపూర్లో మైసమ్మ గుడి పెద్దమ్మ గుడి లో మంత్రి దర్శనం చేసుకోగా పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆర్ అండ్ బి రోడ్ నుండి పాపాగని తాండ కు రూపాయలు 54 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చందాపూర్ పంచాయతీ రాజ్ రోడ్డు నుండి పెద్దతాండ వరకు రు. 47 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న బి.టి. రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము గిరిజనులకు తాండాలు, గూడెం లను గ్రామపంచాయతీ లుగా మార్చడం జరిగిందని తద్వారా తమ ఊరి అభివృద్ధి తామే చేసుకునే విధంగా పరిపాలన సౌలభ్యం కల్పించిందని తెలియజేశారు. తాండాలు, గూడెం లలో అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్తు, రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అన్ని వర్గాల వారికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ. ఈ. పంచాయతీ రాజ్ మల్లయ్య, మండల అభివృద్ధి అధికారి, సుదర్శన్, ఆయా గ్రామ పంచాయతీ ల సర్పంచులు ఎస్. లక్ష్మణ్ , ఫుల్సింగ్ నాయక్, బి. శారద, రుప్లి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,పాల్గొన్నారు.





వనపర్తి పట్టణానికి తాగునీటి సమస్య పరిష్కారం: మంత్రి



వనపర్తి : వనపర్తి పట్టణానికి తాగు నీటి సమస్య ఈరోజుతో తీరుతుందని రాష్ట్ర వ్యవసయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గుంపుగట్టు వద్ద రామన్ పాడ్ నుండి గోపాల్ పేట వెళ్ళే మంచినీటి పైప్ లైన్ నుండి బైపాస్ ద్వారా వనపర్తి పట్టణానికి 6 యం.ఎల్.డి పైప్ లైన్ కు వాల్వ్ ఇప్పి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి పట్టణానికి రామన్ పాడ్ వాటర్ పాత పైప్ లైన్ ను వాడటం వల్ల పట్టణంలో తాగు నీటికి ఇబ్బందులు తలెత్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రూ.300 కోట్ల నిధులతో మిషన్ భగీరథ అడిషనల్ ప్రాజెక్ట్ మంజూరు చేశారని అది దాదాపు పూర్తి కావచ్చింది అన్నారు. మరో 15 రోజుల్లో ఈ మిషన్ భగీరథ ప్రాజెక్ట్ పనులు పూర్తి అయి వనపర్తి పట్టణం తో పాటు అన్ని గ్రామాలకు పుష్కలంగా తాగునీరు అందుతుందని తెలియ జేశారు. వనపర్తి పట్టణానికి అయితే ఈ రోజు తో తాగునీటి సమస్య తీరుతుందని పేర్కొన్నారు. ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి వెంట పాల్గొన్నారు.

మూడు రోజులు వాటర్ రెండే నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ- వనపర్తి

వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వరుసగా మూడు రోజుల పాటు వాటరింగ్ డే గా పాటించి మొక్కలకు నీళ్ల పొయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు. గత హరితహారం ద్వారా నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉండటం వల్ల మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని అందువల్ల వనపర్తి జిల్లాలోని అందరూ పంచాయతీ సెక్రటరీ లు, మండల అధికారులు, ప్రతి ప్రభుత్వ సిబ్బంది మూడు రోజుల పాటు వటరింగ్ డే లో భాగస్వాములు కావాలని, అందుబాటులో ఉన్న ప్రతిమొక్కకు నీరు పోసి మొక్కలను రక్షించుకోవాలని ఆదేశించారు.

చెట్ల సంరక్షణే మానవ సంరక్షణ : డీపీఓ



నవతెలంగాణ- రేవల్లి

చెట్ల సంరక్షణే మానవ సంరక్షణలని డీపీఓ సురేష్ అన్నారు. మండలం లో ప్రతి శుక్రవారం వాటరింగ్ డే ప్రోగ్రాంలో చెన్నారం గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి " డిపిఓ " సురేష్ మార్నింగ్ వాక్ చేస్తూ, శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా చేపట్టిన పనులు చూశారు. తదనంతరం వాటరింగ్ డే లో గ్రామంలో నాటిన చెట్లకు నీళ్ల పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను కాపాడుకోవడం ఎంతైనా మన బాధ్యత ఉందన్నారు. వాటి ప్రాధాన్యత గురుంచి వివరిస్తూ చెట్లు సంరక్షణ చేస్తే, సమాజం లో ఉండే ప్రతి జీవకోటిని సంరక్షణ చేస్తాయన్నారు. కాబట్టి మన అందరం కూడా చెట్లు నాటి వాటికి నీళ్ల పోసి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు.తదనంతరం గ్రామ పంచాయతీ పరిధిలోని నాటిన చెట్లను, నర్సరీ, క్రిమిటోరియ, సందర్శించిన పనుల పట్ల "డిపిఓ" సురేష్ సంతోషం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

రెండవ విడత గొర్రెల పంపిణీపై అవగాహన

నవ తెలంగాణ కొత్తకోట

కొత్తకోట మండలం రాయన్ పేట్ గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామంలో గ్రామ యాదవ సంఘం సభ్యులతో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరులను అభివృద్ధి పథంలో నడిపించడానికి 18 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తికి 20 గొర్రెలు ఒక పోటేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యూనిటీ కాస్టు ఒక లక్ష 75000 రూపాయలు ఉందని లబ్ధిదారుని వాటాదనం 43 వేల 750 రూపాయలు చెల్లించాలని కోరారు. ప్రతి వ్యక్తి కులం సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ రెండు ఫోటోలు వెటర్నరీ డాక్టర్ కు ఇస్తే యూజర్ ఐడి నెంబర్ ఇస్తారని తెలిపారు. లబ్ధిదారుని ఖాతా నుంచి ఆ నెంబర్కు ట్రాన్స్ఫర్ చేస్తే బ్యాంకు వారు యుటిఆర్ నెంబర్ ఇస్తారని ఆ యొక్క నెంబర్ను వెటర్నరీ డాక్టర్ ఇస్తే లబ్ధిదారుడు డబ్బులు చెల్లించినట్లు కన్ఫామ్ చేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్. సురేందర్ రెడ్డి.మాజీ సర్పంచ్ భాస్కర్. చెన్నకేశవరెడ్డి. కొండారెడ్డి. జగన్మోహన్ రెడ్డి వెటర్నరీ డాక్టర్ విజయకుమార్. యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండలం నుంచి గత కొన్ని రోజుల క్రితంపి.ఎం క్రీడలలో భాగంగా వివిధ క్రీడలల్లో జిల్లా స్థాయిలో పాల్గొని బహుమతి పొందిన విద్యార్థులకు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యం ముందర విద్యార్థులకు ఘనంగా అభినందనలు ప్రశంస పత్రాలు బహుమతులను ప్రజా ప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ మాట్లాడుతూ.. క్రీడలలో గెలుపోటములు సహజమని అవి చీకటి వెలుతురు లాంటివని చీకటి తర్వాత వెలుతురు వస్తుందని వెళుతున్న తర్వాత చీకటి వస్తుందని అలాగే ఆటలలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు .అదేవిధంగా ఆటలో జూదం లాంటిదని ఆయన పేర్కొన్నారు . మండలం నుంచి వివిధ క్రీడలలో రాష్ట్ర స్థాయికి 29 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ మున్సిపల్ చైర్మన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,ఎంఈఓ భాస్కర్ సింగ్ ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాసన్న, భీమన్న ,వేణుగోపాల్ రెడ్డి, ఆనంద్ గౌడ్ ,వివిధ క్రీడ కోచ్ లుజ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదానికి పామాయిల్ తోట దగ్ధం

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రమాదవశాత్తు పామ్ ఆయిల్ తోట అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన తిరుపతయ్య గౌడ్ నాలుగు ఎకరాల వ్యవసాయ పొలంలో పామాయిల్ తోట సాగు చేశారు. శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న మొక్కజొన్న గడ్డి అగ్ని ప్రమాదానికి గురికాగా దాని పక్కనే ఉన్న పామాయిల్ తోటకు మంటలు వ్యాపించడంతో గమనించిన గ్రామస్తులు వెంటనే నాగర్ కర్నూల్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్ని మాపక యంత్రం వచ్చి మంటలు ఆర్పిన దాదాపు 90 శాతం పామ్ ఆయిల్ పంట అగ్నికి దగ్ధమై దాదాపు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ శైలజ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ లింగమయ్య గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పోస్టాఫీసులో ఆధార్ సేవలు

నవ తెలంగాణ ఊట్కూర్

నారాయణపేట సబ్ డివిజన్ పోస్టాఫీసులో ప్రజల సౌకర్యార్థం ఆధార్ నమోదు మరియు నవీకరణ కోసం ప్రత్యేక సదుపాయం కల్పించినట్లు నారాయణపేట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ నారాయణపేట తపాలా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్సీర్ ఉమాకాంత్, సబ్ పోస్ట్ మాస్టర్ నవీన్, సిబ్బంది మహమ్మద్ గౌస్, నరేష్ మరియు ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అన్నీ పెండింగ్

- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన పనులన్నీ పెండింగే పెట్టారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. జడ్చర్ల బహిరంగ సభలో కాంగ్రెస్ నేతల విమర్శలపై శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీళ్ల, నిధులు, కరంటు, ఫించన్ పెండింగ్లో పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అంటేనే పాలనంతా పడకేసిందని ప్రజలు గుర్తించే గత ఎన్నికల్లో ఓట్లు వేశారని చెప్పారు. ప్రజల సమస్యలు పెండింగ్, పెండింగుకు పర్యాయపదం కాంగ్రెస్ పాలనాని ఘాటుగా విమర్శించారు. నాలుగున్నర దశాబ్దాల కాంగ్రెస్ పాలన పాపమే పాలమూరు వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలు వంటివని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వారు ఏ మొకం పెట్టుకుని పాలమూరు ప్రజలను ఓట్లు అడుగుతారని మంత్రి ప్రశ్నించారు. అధికారం ఎప్పుడు దక్కుతుందా అని కాంగ్రెస్ నేతలు కళ్లలో వత్తులు వేసుకుని చూస్తున్నారని, కానీ 5 దశాబ్దాల అధికారంతోనే కదా అధోగతి పట్టించిందని విమర్శించారు. పాలమూరుకు తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందో కళ్ల ముందు కనిపిస్తున్నదన్నారు. నాలుగున్నరేళ్ల కేసీఆర్ పాలన చూసి 2018లో ఉమ్మడి పాలమూరులో 14కు 13 స్థానాల్లో ప్రజలు పట్టంకట్టారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలే పాలకుల సామర్థ్యానికి గీటురాయి అన్నారు. అయిదు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ పార్టీ పాలమూరు జిల్లాకు చేసిన అన్యాయానికి కాంగ్రెస్ నేతలు జీవితకాలం ఊడిగం చేసినా వారి పాపానికి ప్రాయశ్చిత్తం ఉండదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి పాలమూరు జిల్లాలో స్థానం లేదని, వారి పొలిటికల్ డ్రామాలు ఇక్కడ పండవన్నారు. కర్ణాటక ఫలితాలు చూసి కాంగ్రెస్ నేతలు పగటికలలు కంటున్నారన్నారు. అక్కడ ప్రత్యామ్నాయం లేక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని, అక్కడ అధికారం రాగానే ఇక్కడ కాంగ్రెస్ నేతలకు ఆశలు మొదలయ్యాయని మంత్రి చెప్పారు. పార్టీలో ఒకరిపై ఒకరు పై చేయి సాధించే పవర్ కోసమే వారి పాదయాత్రలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ కట్టప్పలే .. పాలమూరు ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేసి, పోతిరెడ్డి పాడుతో వెన్నుపోటు పొడిచి, పాలమూరు ప్రజలను వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యల పాలు చేశారన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల మీద కేసులు వేసి అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు ప్రాజెక్టు ఎందుకు ఆలస్యం అయ్యిందనడం ఆశ్చర్యకరమన్నారు.9ఏళ్లలో పాలమూరు వ్యవసాయరంగ స్వరూపం మారిపోయిందన్నారు. నడి ఎండాకాలంలో చెరువుల్లో ఉన్న నీరే కాంగ్రెస్ నేతల ప్రశ్నలకు సమాధానమన్నారు. నాడు మీ పాలనలో అంబలికేంద్రాలు, గంజి కేంద్రాలు ఉండేవని, నేడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. నాడు మీ పాలనలో గ్రామాల్లో సాగునీరే కాదు తాగునీటికీ ఇబ్బందులే ఉండవన్నారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసి ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. అధికారం మీద కాంగ్రెస్ దింపుడుకళ్లెం ఆశతో ఉందన్నారు. ఈ సారి ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మాదిరే అవుతుం దన్నారు. కాంగ్రెస్ నేతలు నోటి కొచ్చినట్లు మాట్లా డడం మాని మీ పాలనలో జరిగిన అన్యాయాలకు పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పుకోవా లన్నారు.1946-51 మధ్యకాలంలో, 1969 తెలంగాణ ఉద్యమంలో,మలిదశ (2001-2014) తెలంగాణ ఉద్యమంలో యువకుల కాల్చివేత, అమరత్వం, కాంగ్రెస్ పార్టీని ఎల్లకాలం పట్టి పీడిస్తుందని మంత్రి చెప్పారు.

వీవోఏల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలి : సీఐటీయూ



నవతెలంగాణ- వనపర్తి

ఐకెపి వివో ఏల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐకెపి వీవో ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి 40 వ రోజుకు చేరుకున్నది. వనపర్తి వెలుగు కార్యాలయం ముందు సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం ఐకెపి వీవోఏలా సమ్మె పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తు ందని వారు విమర్శించారు. గత 40 రోజులుగా సమ్మె చేస్తా ఉన్న పాలక ప్రభుత్వంకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని మడ్డిపడ్డారు. నెలకు 3.900 జీతంతో కార్మికులు జీవనం ఎలా గడుపుతారు అని ప్రశ్నించారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని అర్హులైన ఐకెపి వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని. సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని..డిమాండ్ చేశారు. సమ్మె పట్ల ప్రభుత్వం కాలయాపన చేస్తుందని. సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె ను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల కోశాధికారి చందు నాయక్ ,కార్యదర్శులు భరత్,లోకయ్య బాలిస్వరి, రాధ, లలిత మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : మదనాపురం మండల కేంద్రంలో ఐకెపి వీవోఏలు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు.అలాగే కొత్తకోట లో కూడా వీవోఏ లు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు



బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ ఐకెపి వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నెలకు వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు అలివేల, నర్సింహ, కార్యదర్శి స్వప్న, సహాయ కార్యదర్శి రజిత, జయమ్మ, శ్రీలత, సంధ్య అరుణ, రూప, పద్మ, శ్రీమణి, నారాయణ, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మూడోసారి అధికారం మనదే'

నవ తెలంగాణ- కొత్తకోట

ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జోశ్యం చెప్పారు. శుక్రవారం కొత్తకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొత్తకోట మదనపురం మండలాల వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గానికి 23 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరయ్యని తెలిపారు. కొత్తకోట మదానపురం మండలాల అభివృద్ధి పనులకు కలిపి కోటి 70లక్షలు మంజూరయ్యని తెలిపారు. 5నెలల కింద ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గరకు వెళ్లి నా నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామపంచాయతీకి 20లక్షల నిధులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.



ముఖ్యమంత్రి ఆశీసులతో నిధులు మంజూరయ్యని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికి ఒక్కో బిల్డింగ్ 10లక్షల చొప్పున 50 గ్రామపంచాయతీల భవనాలు మంజూరు చేసుకున్నామని తెలిపారు. జూన్ నెలలలో రెండవ విడత గొర్రెల పంపిణీ, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ పథకాలు ఇస్తున్నామని తెలిపారు. జూన్ 2నుండి తెలంగాణ సంబురాలు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఇందులో అందరూ పాల్గొనాలని సూచించారు. అనంతరం సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించిన మదానపురం గ్రామ జట్టు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, బాలనారాయన, వెంకట్ నారాయణ, రవీందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, నాగన్న, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,కో ఆప్షన్ సభ్యుడు మిషేక్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, జగన్మోహన్ రెడ్డి, కటికె శ్రీను, సుభాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్, శేఖర్ గౌడ్, హెూటల్ రాజు, గోవర్ధన్, డిసి రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - కొత్తకోట

వనపర్తి పట్టణానికి తాగు నీటి సమస్య ఈరోజుతో తీరుతుందని మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శమని రాష్ట్ర వ్యవసయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ సరిహద్దులో గల గుంపుగట్టు వద్ద రామన్ పాడ్ నుండి గోపాల్ పేట వెళ్ళే మంచినీటి పైప్ లైన్ నుండి బైపాస్ ద్వారా వనపర్తి పట్టణానికి 6 యం.ఎల్.డి పైప్ లైన్ కు వాల్వ్ ఇప్పి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి పట్టణానికి రామన్ పాడ్ వాటర్ పాత పైప్ లైన్ ను వాడటం వల్ల పట్టణంలో తాగు నీటికి ఇబ్బందులు తలెత్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రూ.300 కోట్ల నిధులతో మిషన్ భగీరథ అడిషనల్ ప్రాజెక్ట్ మంజూరు చేశారని అది దాదాపు పూర్తి కావచ్చింది అన్నారు. మరో 15 రోజుల్లో ఈ మిషన్ భగీరథ ప్రాజెక్ట్ పనులు పూర్తి అయి వనపర్తి పట్టణం తో పాటు అన్ని గ్రామాలకు పుష్కలంగా తాగునీరు అందుతుందని తెలియజేశారు. వనపర్తి పట్టణానికి అయితే ఈ రోజు తో తాగునీటి సమస్య తీరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ప్రేమ్ కుమార్, బిచుపల్లి యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, గ్రామ సర్పంచ్ జయసుధ యాదవ స్వామి అన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోపాటు మండల వైద్యాధికారి ప్రారంభం ఈ సందర్భంగా వారు 18 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా అద్దాలతో పాటు ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో రెండు రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్స్ డాక్టర్ భాగ్యశ్రీ, డాక్టర్ సునంద ఏఎన్ఎం ,భారతి అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో వార్డు సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ -ఆత్మకూర్

అమరచింత మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుతుబ్, పట్టణ కార్యదర్శి భాస్కర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఒకటో వార్డు ను ఏఐఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుతుబ్, పట్టణ కార్యదర్శి భాస్కర్ పర్యటించారు. పట్టణంలోని జామియం మసీదు వెనుక నిల్వ ఉన్న మురికి నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని ఒకటో వార్డులోని డ్రైనేజీ నుంచి నీరు అంతా ఇక్కడికి చేరి కాలనీవాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీటితో కాలనీవాసులు రకరకాల వ్యాధులతో బారిన పడుతున్నారన్నారు. దాదాపు గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన మునిసిపల్ అధికారులు పట్టించుకోవాలన్న పాపాన పోలేదని ఆరోపించారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో కాలనీవాసులు భయంతో గడుపుతున్నారని అన్నారు. కావున ఇట్టి సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అబ్రహం, రవీందర్, ఎర్రన్న ముస్లిం మైనార్టీ నాయకులు ఖాదర్, భాష ,వలి ,అక్బర్ ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శనివారం 27 మే 2023

ఆర్థిక సాయం అందజేత..



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన బాలస్వామి ఇంటిపై కప్పు అకాల వర్షాల కారణంగా కూలిపోయింది. సమాచారం తెలుసుకున్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ శుక్రవారం బాలస్వామి ఇంటి పైకప్పు నిర్మాణంకోసం తన వంతు సహాయంగా రూ. 5వేల బా ధిత కుటుం బానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంతోష, వెంకటయ్య ముదిరాజ్, సంఘం మండలాధ్యక్షుడు బాదేపల్లి మల్లేష్‌ముదిరాజ్, నాయకులు శేఖర్‌ముదిరాజ్, ఎర్రశీనుముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, బాలకృష్ణ ముదిరాజ్, శేఖర్‌ముదిరాజ్, శ్రీశైలం ముది రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో 40వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు ఆర్థికంగా, సామా జికంగా 18సంవత్సరాలుగా పనిచేసిన కనీసవేతనం కరువైందని వీవోఏలు ఆవేదన వ్యక్తం చేశా రు. తమను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజీ, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ, రజిత సైదమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళాల సేకరణ



ఉప్పునుంతల: మండలంలోని రాయిచెడ్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళాల సేకరణ చేపడుతున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కోసం చందాలు ఇవ్వడానికి మంచి మనసుతో రైతులు ముందుకు వస్తున్నారు. గత మూడు రోజులుగా విరాళాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపుగా రూ. 50వేలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎత్తపు మధు, పర్వతాలు, ఆంజనేయులు, లక్ష్మణ్, తిరుపతి, పంది శేఖర్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

పాలీసెట్లో మెరిసిన విద్యార్థులు

నవతెలంగాణ- తెలకపల్లి



2023 పాలీసెట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రి కల్చర్ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకు లు సాధించినట్లు పాఠశాల సలహాదారులు కే రఘురాంరెడ్డి, ప్రిన్సిపల్ ప్రభాకర్, బాలు శుక్రవారం తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థులు ఎండీ జీశాన్ ఇంజనీరింగ్లో రాష్ట్ర 219ర్యాంక్, అగ్రి కల్చర్‌లో 129 ర్యాంకు డి పరిపూర్ణకుమార్ ఇంజనీరింగ్‌లో 209, అగ్రికల్చర్‌లో 147వ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యా ర్థులను పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, అడ్వైజర్ కే రఘురాంరెడ్డి, ప్రిన్సిపల్స్ ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

అజిలాపూర్‌లో బొడ్రాయి పండుగ ప్రారంభం



నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని అజిలాపూర్‌లో శుక్రవారంతో బొడ్రాయి పండుగ వేడుకలు ప్రారంభమ య్యాయి. మహాగణపతి పుణ్యవహచనంలో గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మవెంకటేష్, ఎంపీటీసీ లక్ష్మ మ్మ మల్లేష్‌గౌడ్ గ్రామ పెద్దలతో కలిసి పూజలో పాల్గొన్నారు. 27న గ్రామ ప్రదక్షణ, మహాగణ పతి పూజ, అఖండ దీపారాధన, దీక్షధారణ, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, 28న మండప దేవతపూజలు, హెూమాలు, నాభిశిల ఊరేగింపు, అన్నదానం, 29న నాభిశిల యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత..

నవ తెలంగాణ -వెల్దండ



మండల పరిధిలోని భైరాపూరు గ్రామానికి చెందిన మేండే శ్రీవాణి పేరిట మంజూరైన రూ. 1 లక్ష ఎల్‌వోసీ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శ్రీవాణి తండ్రి మల్లేష్‌కు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల కుమార్, జంగయ్య యాదవ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ యాదవ సంఘాలు తమ దుష్ప్రచారాన్ని ఆపాలి

- జిల్లా అధ్యక్షుడు అకన మోని కాశన్న యాదవ్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

కాంగ్రెస్‌పార్టీ యాదవులకు, కురుమలకు వ్యతిరేకమని యాదవులను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కులం పేరుతో తిట్టారని బీఆర్‌ఎస్ అనుబంధ యాదవ సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత యాదవ మహాసంఘం జిల్లా అధ్యక్షులు అకన మోని కాశన్న యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్‌అండ్‌బీ అతిథిగృహంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశానికి ముఖ్యఅ తిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీకి అనుబంధ యాదవ సంఘాలు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ప్రజలలో వస్తున్న అభిమానాన్ని జీర్ణించుకోలేక గాంధీ భవన్‌ను ముట్టడిస్తామని, యాదవులకు క్షమాపణ చెప్పాలని బుధవారం ధర్నాచౌక్‌లో హంగామా చేయడం పూర్తిగా వాస్తవ విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ దశాబ్దాల కాలం నుంచే సంక్షేమ పథకాల ద్వారా యాదవులకు, కురుమల జీవితాలలో వెలుగులు నింపారని ఆర్థికంగా నిలబెట్టుతూ వస్తుందన్నారు. 1990లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి హయంలో గొర్రెల కాపరుల సంఘాలను ఏర్పాటు చేయగా, 2009లో 65 కోట్ల నిధులతో ఎన్‌సీడీసీ ద్వారా లబ్ధి చేకూర్చారని అన్నారు. యాదవ సంఘం అంటే బీఆర్‌ఎస్ అనుబంధ సంఘంగా మారిందని, అన్ని పార్టీలతో కలుపుకొని ఉన్న సంఘమే యాదవులకు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సయ్యయాదవ్, తిర్పతయ్యయాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్‌యాదవ్, శేఖర్‌యాదవ్, సలేశ్వరం యాదవ్, లాలుయాదవ్, అనిల్‌యాదవ్, సైదులు యాదవ్, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



30లోగా పద్మశాలి సంఘం సభ్యత్వం పొందాలి



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2023 ఎన్నికల సభ్యత్వ నమోదును ఈ నెల 30లోగా 18 సంవత్సరాలు ఉన్న ప్రతి పద్మశాలి కులస్తులు రాష్ట్ర సభ్యత్వం పొందాలని జిల్లా పద్మశాలి ఎన్నికల కన్వీనర్ కర్నాటి తిరుపతయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశా లికులస్తుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి కులస్తులు రాష్ట్ర సభ్యత నమోదు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రస్థా యిలో గుర్తింపు ఉం టేనే కుల సంఘం ఎన్నికల్లో ఓటు వేయడానికి, లేదా పోటీచేయడానికి అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘ నాయకులు కొంగరి రమేష్, సాక కుమారస్వామి, క్యామ శ్రీరాములు, చంద్రశేఖర్, శ్యాంసుందర్, సుధాకర్, వెంకటస్వామి, శీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలపై విస్తృత ప్రచారం చేయాలి

- జిల్లా వైద్య,అధికారి డాక్టర్ కె సుధాకర్ లాల్
- రాకొండ సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అందిస్తున్న మెరుగైన వైద్య సేవలపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె సుధాకర్ లాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాకొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌సెంటర్ పరిధిలో అందిస్తున్న వైద్యసేవల రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గర్భిణులకు అందించే వైద్యసేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు సకాలంలో అందించి గర్భిణులలో రక్తహీనత లేకుండా చూడాలని కోరారు. గర్భిణులు, చిన్నారులకు నిర్దేశించిన సమయంలోనే వ్యాక్సినేషన్ వేయాలని, దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారులు, మండల వైద్యాధికారులు సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

గంధం వెంకటరమణ పై చర్యలు తీసుకోవాలి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్



నవతెలంగాణ- కందనూలు

మండల పరిధిలోని మంతటిలో గార్లచెరువులో ఉండే చెరువు శిఖం భూమిని గంధం వెంకట రమణ ఆక్రమించుకున్నారని అతడిపై వెంటనే చర్యలు తీసుకొని శిఖం భూమిని కాపాడాలని సీపీ ఎం మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంధం వెంకట రమణ దళితులతో కొన్నభూమి కంటే ఎక్కువగా చెర్వు శిఖం భూమిని ఆక్రమించుకున్నాడన్నారు. సాగు చేస్తున్న ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దాదాపు ఎకరం భూమిని కబ్జా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే పరిశీలించి ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని గంధం వెంకటరమణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సుభాష్, కురుమయ్య పాల్గొన్నారు.

రైస్ మిల్లు యజమానుల దోపిడీని అరికట్టాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న



నవ తెలంగాణ -కందనూలు

రైస్ మిల్లు యజమానుల దోపిడీని అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఎండబెట్ల వద్ద రైతు విష్ణు వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆరుగాలం కష్టపడి వరి పంట పండిస్తే రైతులకు రైస్ మిల్లు యజమానుల వద్ద క్వింటాల్‌కు ఐదు నుంచి పదికిలోలు తరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైస్‌మిల్లు యజమానులు ఇష్టాను సారంగా అమాయక రైతులు చూసుకొని రైతులపొట్ట కొడుతున్న రైస్‌మిల్లు యజమానులపై క్రిమినల్ కేసులునమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల నుంచి ఒకగింజ తరుగు తీస్తే రైస్‌మిల్లు యజమానులపై చర్యలు చెప్పుతూ మరోపక్క మంత్రులు చెబుతూ రైస్ మిల్లు యజమానులు ఇష్టానుసారంగా తరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకటనలు చేస్తూ రైస్‌మిల్లు యజమానిలో దోపిడీలను ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం అకాల వర్షాలతో పంటనష్టపోతుంటే మరోదిక్కు రైతులకు గిట్టుబాటు ధరలేక ఇష్టంసారంగా దళారీలను అమ్మవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు విష్ణు, కురుమయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలు చేయాలి



నవతెలంగాణ- కందనూలు

ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను వెంటనే అమలు చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భావండ్ల వెంకటేష్ అన్నారు. శుక్రవారం టీఎన్జీవో కేంద్ర సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికైనా టీఎన్జీవో సంఘం అధ్యక్షుడు మామిల్ల రాజేందర్ ఎన్నికైయ్యారు. ప్రధాన కార్యదర్శి మారం జగదీష్, ఉపాధ్యక్షుడిగా కొండల్‌రెడ్డి , గోవర్ధన్ రెడ్డి, నజీర్ అహ్మద్ పబ్లిసిటీ సెక్రెటరీ శైలజను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భావండ్ల వెంకటేష్, జిల్లా కో-శాధికారి ఎండీ షర్ఫుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సురేష్, యారా బాలరాజ్, అశోక్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 6న నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం



నవ తెలంగాణ -కందనూలు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 6వ తేదీ మంగళవారం కొల్లాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నట్లు కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నూతన సమీకృత కలెక్టరే ట్ భవనం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని దేసి ఇటిక్యాల 3వ వార్డు పరిధిలోని సర్వే నెంబర్ 237 లో 12.3 ఎకరాల విస్తర్ణంలో 52.36 కోట్ల రూపాయలతో నిర్మించగా ప్రారంభో త్సవానికి అన్ని హంగులతో సిద్ధంగా ఉన్నది. 1.25 లక్షల చదరపు అడుగుల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తుల్లో నిర్మించిన కార్యాలయ సముదాయం 32 శాఖల అధికారులు సిబ్బంది కి ఇప్పటికే శాఖల వారీగా గదులు కేటాయించారు. వీడియో కాన్ఫరెన్స్‌హాల్, మంత్రులు జిల్లాకు విచ్చేసినప్పుడు సమావేశాలు నిర్వహించేందుకు స్టేట్‌హాల్ తదితర సకల సదుపాయాలతో భవనాన్ని నిర్మించినట్లు కలెక్టర్ తెలిపారు.

ఐక్యత ఫౌండేషన్ అండ..



వెల్దండ: ఈదురుగాలు, భారీవర్షాల ఇంటిపైకప్పు రేకులు కొట్టుకపోవడంతో నిల్వ నీడ లేకపోవడం తో ఆ కుటుంబం దీనావస్థలో కొట్టుమిట్టాడుతుంది. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద బాలస్వామి అపన్నహస్తం కోసంఎదురుచూస్తున్న తరుణంలో నేనున్నానని అభయ హస్తం అందించి ఆపద్బాంధవుడిలా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధితుడు బాలస్వామి అండగా నిలిచి ఇంటిపై కప్పుకు కావాల్సిన మెటీరియల్‌ను ఐక్యత ఫౌం డేషన్ సభ్యుల ద్వారా శుక్రవారం అందించారు. రైతు సమన్వయ సమితి కన్వీన ర్ నారాయణనాయక్, రామాంజనేయులు, వెంకట్రావ్, రామకృష్ణ, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్గతరోడ్ల అభివృద్ధికి కృషిచేస్తుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నారాయణపూర్, మాత్మ గాంధీతండా, రాచూర్ గ్రామాల్లో రూ. 40 లక్షలతో నూతన సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజచేశారు. అలాగే మండల కేంద్రంలో రూ 10 లక్షలతో గొర్రెల పెంపకదారుల సహకార సంఘ భవనం, రూ. 10 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు సీసీగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్‌నాయక్, సర్పంచ్‌లు యెన్నం భూపతిరెడ్డి, అంజి నాయక్, జయమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, చిట్టీ కాడురం, సార్పంచ్‌లు దార్ల కుమార్, రాములు, రైతు సమితి అధ్యక్షుడు భాస్కర్ రావు, వెంకటయ్యగౌడ్, గున్నెల శ్రీను, యుత్ అధ్యక్షులు యాదగిరి, బాలకృష్ణ, సుదీర్, రాఘవేంద్రర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి మెమో

- అభివృద్ధి పనులలో ఆలసత్వం చేయొద్దు
- పంచాయతీ అధికారి కే. వెంకటయ్య



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అభివృద్ధిపనుల నిర్వహణలో అలసత్వం చేయరాదని, అందుకు బాధ్యులైనా వారిపై చర్యలుంటాయని డివిజినల్ పంచాయతీ అధికారి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సిద్దాపూ ర్, పద్మారం తాండ గ్రామాలను ఆకస్మికంగా తనిఖీచేసి అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, నర్సరీ వాటరింగ్ డే కార్యక్రమాలు పరిశీలించారు. పారిశుద్ధ పనుల నిర్వహణలో అక్కడక్కడ సైడ్ కాల్వల నిర్వహణ సక్రమంగా లేనందున సంబంధిత సిద్దా పూర్ పంచాయతీ కార్యదర్శి భీముడుకు మెమో జారీచేశారు. పారిశుద్ధ్యపనులు నిర్వహణ రెండు రోజులలోపల పూర్తిచేసి నివేదిక సమర్పిం చాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ తయారీ, పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు భీముడు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకోసం పోరాటాలకు సిద్ధం కావాలి

- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి బాల్ రెడ్డి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

విద్యారంగ సమస్యలపై హక్కుల సాధనకోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సింగప ట్నంలో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై సమరసిల పోరాటాలు చేస్తూ విద్యార్థుల హక్కుల సాధనకోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, విద్యార్థుల హక్కులు సాధించు కోవాలంటే పోరాటాలే మార్గమని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నుతన జాతీయ విద్యావిధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, రామకృష్ణ, రాజేష్, లక్ష్మణ్, రవి, నాయకులు భైరవ, తరుణ్, లక్ష్మణ్, అంజలి పాల్గొన్నారు.

దేశానికి తెలంగాణ రోల్‌మోడల్..

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవ తెలంగాణ- వెల్దండ

సంక్షేమం, అభివృద్ధిలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణపై కేంద్రం సవతితల్లి ప్రేమను చూపిస్తూ వివక్ష తకు గురిచేస్తుందన్నారు. రెండు నాలుకల ధోరణితో తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందన్నారు. కులమ తాల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రజల మధ్య చిచ్చు పెడుతు న్నాడని ఆరోపించారు. దేశ ప్రజలు సీఎం కేసీఆర్‌ను ప్రధానిగా చూడాలని కోరు కుంటున్నారన్నారు. జూన్ 2 నుంచి తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు ప్రజల భాగ స్వామ్యంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయ, వైస్ ఎంపీపీ శాంతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భూపతిరెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు భాస్కరరావు, శిశుపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు యాదగిరి, తర్మికల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌గౌడ్, కో -ఆప్షన్ నెంబర్ అలీమ్, దేవేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.



మంత్రి హరీష్ రావు పర్యటనను అడ్డుకుంటాం

- యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, అంజి యాదవ్



నవ తెలంగాణ -అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గానికి ఎన్ని నిధులు మంజూరు చేశారని.. ఎన్నికలుసమీపిస్తుండడంతో అచ్చంపేట పర్యటించడానికి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజియాదవ్ శుక్రవారం నవ తెలంగాణతో తెలిపారు. భారీ నీటుపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మండల పరిధి లోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును సందర్శించి ఆరు నెలల్లో ప్రాజెక్టును పూర్తిచేసి సాగునీరు అందిస్తా మని చెప్పారు నేటికీ 10 ఏళ్లు గడుస్తున్నప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటికీ నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందలేద న్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో. భూములు తీసుకున్న రైతులకు వెంటనే నష్టపరి హారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నాడంతో నల్లమల్ల ప్రాంత ప్రజ లను రైతులను మోసం చేయడానికి ఉమామహేశ్వర, చెన్న కేశవ సాగునీటి ప్రాజెక్టులు అంటూ తెరమీదకి తెస్తున్నా రన్నారు. వందపడకల ఆస్పత్రిని పూర్తి చేయడానికి ఆరేండ్లు కాలం పట్టిందని, ఇప్ప టికీ ఆసుపత్రిలో సరైన సిబ్బంది వైద్యులు లేక రోగులకు వైద్యం అందడం లేదన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు డబల్ బెడ్రూం ఇవ్వాలి

- దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్

నవ తెలంగాణ- కందనూలు

అర్హులైనా జర్నలిస్టుకు డబల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కశపోగు జాన్ ప్రభుత్వాని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్‌హాల్‌లో జర్నలిస్టు పరశురాం రిసెప్షన్‌కు హాజరయ్యారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షుడు, దళిత జర్నలిస్టుల ముఖ్య నాయకులతో ఒకప్రైవేట్ ఆవరణలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న చిన్న,పెద్ద, మధ్య పత్రిక అనే తేడా లేకుండా పత్రికలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు డబల్‌బెడ్రూం ఇల్లు, అర్హులైనా జర్నలిస్టుకు అక్రిడేషన్‌కార్డ్స్ మంజూరు చేస్తామని చెప్పి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికీ 9సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు ఇచ్చిన ఒక్కహామీ నెరవేరలేదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని జిల్లాల్లో కేవలం డబల్‌బెడ్రూం ఇండ్లకోసం భూమిపూజ చేసి వదిలిపెట్టారని, దానిని పెండింగ్‌పెట్టకుండా ఇండ్లు నిర్మాణం చేసి జర్నలిస్టులకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులో కోతలు విధించి పత్రికలో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతున్నాయని, అర్హులైన జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులఫోరం జిల్లాఅధ్యక్షుడు పి. వెంకటస్వామి, జర్నలిస్టులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుట శ్రీనివాసులు, దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సుదర్శన్, దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, జర్నలిస్టులు శ్రీనివాసులు, తరుణ్, వెంకటేష్ పాల్గొన్నారు.



రైతుబీమా చెక్కు అందజేత



ధరూరు/ గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యురాలైన భార్య సునీతకు ప్రభుత్వం తరుపున అందించే రైతుబీమా చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఆపదలో ఉన్న తమని ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలీ, సురేష్, నర్సింహులు, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



ఉండవెల్లి : మండలంలోని చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడు, చెన్నుపాడు గ్రామాల్లో జరుగుతున్న అభి వృద్ధి పనులను మండల అభివృద్ధి అధికారి రమణ రావు పరిశీలించారు. శుక్రవారం వాటర్ డే సందర్భంగా హరితహారం మొక్క లకు నీళు పట్టే కార్యక్రమాన్ని చేప ట్టారు. మొక్కలు ఎండిపోకుండా ఉండే ందుకు వారానికి రెండుసార్లు నీళ్లు పట్టి పచ్చగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లోని పరిశుభ్రత పై దృష్టి కేంద్రీకరించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. చిన్న పాటి గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మన ఊరు – మన బడి పనులను పరిశీలించారు. ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీలు , సర్పంచులు, మండల స్థాయి అధికారులు , పంచా యతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నీటి సరఫరా పంపింగ్ పరిశీలన



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని దరూర్ మండలం పెద్ద చింతరేవుల సమీపంలోని మిషన్ భగీరథ నీటి సరఫరాను మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్, ఐ హెచ్ కంపెనీకి సంబంధించిన మోహన్‌తో కలిసి వాటర్ సప్లై జరిగే పంపింగ్ మెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్‌కు సంబంధించిన క్లోరోసిస్ వాటర్ సప్లై జరిగే పంపింగ్ మెయిన్‌ను పరిశీలించి ఎండకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గద్వాల పట్టణంలోని అన్ని వార్డుల్లో మిషన్ భగీరథ నీరు పట్టణ ప్రజలకు అందించే విధంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టీ. శ్రీను, శ్రీమన్నారాయణ , కృష్ణ , మహేష్ , మిషన్ భగీరథకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమి స్వాహా



నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలంలోని పేరపళ్ల గ్రామంలో ప్రభుత్వ భూమి (గ్రామ కంఠం) రూ.8 లక్షలకు ప్రజా ప్రతినిధి , ఒక న్యాయవాది అమ్ముకున్నట్లు గ్రామప్రజలు వాపోయారు. పేరపళ్ల నుంచి మద్దూరు వెళ్లే మార్గంలో ఊరబావి కి దగ్గరలో ఉన్న సర్వే నంబర్ లేని గ్రామకంఠం భూమిని తమదేనని ఇద్దరు వ్యక్తులు కలసి 400 గజాల రోడ్డు పక్కన ఉన్న ఖాళీస్థలాన్ని ఎనిమిది లక్షలకు విక్రయించినట్లు సమాచారం. ఈ స్థలం కొన్నవారికి ఎలాంటి అగ్రిమెంట్ పేపర్ కానీ రిజిస్ట్రేషన్ కానీ చేసి ఇవ్వ లేదని, ఎవరైనా అడిగినచో నేను న్యాయవాదిని, ఇంకొకరు రూలింగ్ పార్టీ లీడర్ అని ఎవరొచ్చినా మేము చూసుకుంటామని సదరు వ్యక్తులకు నమ్మ బలికి అమ్మినట్లు తెలుస్తోంది. ఈ స్థలం కబ్జాలకు గురవుతున్నాయని ఎంపీపీ కార్యాలయ అధికారులకు సమాచారం ఉన్న కూడా పట్టించు కోవడంలేదని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. ఈ స్థలం కొన్నవారు మెయిన్ రోడ్డు పక్కనే ఫినిషింగ్ కూడా చేసి వారు గుర్తులను పాతిపెట్టారు. ఈ విధంగా జరుగు తున్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై అంతర్యమేమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల్లో విలువజేసే భూమిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఎల్ఓసీ అందజేత



ధరూరు : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2.50లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలంకు చెందిన మోదీన్‌కు మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధినుంచి ఎల్ఓసీ మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల అధ్యక్షుడు వెంకటన్న, ,బీఆర్ఎస్ నాయకులు రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిబోయల సంక్షేమానికి కృషి చేయాలి

- మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్

ధరూర్: తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే అత్యధికంగా ఉన్న వాల్మీకి బోయల సంక్షేమానికి కృషి చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ కోరారు. శుక్రవారం తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ ఎం.నరేష్ కి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి, బోయలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వీరి ఉపాధి, సంక్షేమం కోసం రెండులక్షలు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు రంగస్వామి, పరుషరాముడు, వెంకట్రాములు, ధరూర్ మండల ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాంతన్న, సహాయ కార్యదర్శి రామకృష్ణ, మద్దిలేటి, నర్సింహులు, నాయకులు జగదీష్,క్రిష్ణ, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి , నాయకులు జమ్మన్న, దానియేలు, లక్ష్మన్న, చిన్న రాముడు, ఆశన్న, రాము, నర్సింహులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతతో విధులు నిర్వహించాలి



నారాయణపేట టౌన్ : నేరాలు జరిగిన సందర్భాల్లో క్రైమ్ పోలీసులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని క్రైమ్ స్టాఫ్ వర్టికల్ ఇన్చార్జి సీఐ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని ఈ లెర్నింగ్ సెంటర్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లోని క్రైమ్ స్టాఫ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలందరికీ తమ ఆస్తులు సురక్షితం అనే భరోసా కల్పిస్తూ అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయో గించుకొని ఎల్లవేళలా నిఘా వ్యవస్థను పకడ్బందీగా అమలుపరుస్తూ విధులు నిర్వహించాలన్నారు. అయినప్పటికీ నేరాలు జరిగినట్లయితే తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకుని కేసులను ఛేదించి బాధితులకు వారి సొమ్మును త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్లోని క్రైమ్ స్టాఫ్ సిబ్బంది, ఐటీ కోర్ టీం తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా దశాబ్దీ ఉత్సవాలను నిర్వహించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దీ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమం జూన్ 2 నుంచి 22 వరకు దాదాపు21 రోజులు జరిగే కార్యక్రమాలకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కార్యక్రమానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి రోజువారి కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, 9 ఏళ్లలో జరిగిన జిల్లా ప్రగతిపై అన్ని శాఖల అధికారులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. శాఖలవారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని రావాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరయ్యేలా చూడాలని పేర్కొన్నారు. మండల కార్యాలయాలు అందంగా పూల తోరణాలతో సిద్ధం చేయాలని సూచించారు. 21 రోజుల పాటు జరిగే దశాబ్ది ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ముందు తర్వాత జరిగిన పనులపై నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్యక్రమానికి దశాబ్దీ లోగో ఉండాలన్నారు. ఇరిగేషన్ శాఖ వారు చెరువుల దగ్గర చెరువుల అభివృద్ధిపై వివరించి,మత్స్యశాఖ చేపలు పట్టే వారిని ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువు కట్టల దగ్గర భోజనాలు పెట్టాలన్నారు. ఇళ్ల పట్టాలు అందజేసేందుకు సిద్ధం చేయాలన్నారు. 75 చదరపు గజాల ఇంటి స్థలం ఉండేందుకు లేఅవుట్ తయారుచేసి పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి ఏర్పాటు చేయాలన్నారు. కుల వృత్తుల వారిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలన్నారు. 9 సంవత్సరాల తెలంగాణలో జరిగిన వివిధ శాఖల అభివృద్ధిపై ఆయా శాఖలో పూర్తిస్థాయిలో నివేదికలు సిద్ధం చేసుకుని రావాలని కోరారు. ఈ టెలీ కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, ఆర్డీవో రాములు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల షెడ్యూల్

జూన్ 2న అన్ని జిల్లాల్లోజాతీయ పతాకావిష్కరణ ,జూన్ 3న రైతు దినోత్సవం, 4న పోలీసుల ఆధ్వర్యంలో సురక్షాదినోత్సవం, 5న విద్యుత్ విజయోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవం,7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ,9న సంక్షేమ సంబురాల నిర్వహణ, 10న సుపరిపాలన దినోత్సవం,11న సాహిత్య దినోత్సవం,12న తెలంగాణ రన్ ,13న మహిళా సంక్షేమ దినోత్సవం,14న వైద్యారోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి,16న పట్టణ ప్రగతి,17న గిరిజనోత్సవం, 18న మంచినీళ్ల పండుగ,19న హరితోత్సవం,20న విద్యా దినోత్సవం, 21న ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

యువతకు ఆదర్శం చంద్రశేఖర్ ఆజాద్

- పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు



ఊట్కూర్ : దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన చంద్రశేఖర్ ఆజాద్ యువతకు ఆదర్శం అని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు రవి అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 28 న బిజ్వార్ గ్రామంలో చంద్రశేఖర్ ఆజాద్ విగ్రవిష్కరణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పీడీఎస్‌యూ, పీవైఎల్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆజాద్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ (ఎం ఎల్) ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం ఊరేగింపు, బహిరంగ సభ ఉంటుందని , బహిరంగ సభకు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే జీ రామచందర్, రాష్ట్ర నాయకులు కృష్ణ , ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మేష్, జిల్లా కార్యదర్శి బీ. రాము, పీ వైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్య క్షులు రామకృష్ణ , రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య ,అనిల్ , పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు రఘు, ప్రవీణ్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్



ధరూరు : గద్వాల పట్టణ కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిధిలో గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ , సిబంది ఆధ్వర్యంలో నెంబర్ ప్లేటు లేని వాహనాలు, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్స్‌లేని, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు, ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. వాహనదారులు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు.. నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనదారులు వేగంగా వాహనాలను తోలుతూ తోటి వాహదారులు, పాదాచారులను భయబ్రాంతులకు గురిచేస్తుండటంతో నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను వెంబడే ఉంచుకోవాలని సూచించారు.

ఉపాధి కూలీలకు రూ. 600 కూలి చెల్లించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్



నారాయణపేట టౌన్ : ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 కూలి చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని బైరంకొండ, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేసే కూలీల దగ్గరకు అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, నాయకులు చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశాలలో కూలీలకు నీటి సౌకర్యం, ఎండ నుంచి సేద తీర్చుకోవడానికి టెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగితే బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వైద్యం కిట్లు పారా, గంపలు, గడ్డపారలు సరఫరా చేయాలని అన్నారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను మెల్లగా ఎత్తివేసే ప్రయత్నంలో ఉందని దానిని అందరం ప్రతికటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా కోశాధికారి హాజీ మలంగ్ భగవంతు, రాము, బోయ బన్నప్ప ,సావిత్రమ్మ, నర్సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

ధరూరు : మండలంలోని మార్లబీడు గ్రామంలో బీకేఎంఆర్ ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు అల్వాల్ పాడ్, ద్యాగదొడ్డి జట్ల మధ్య టాస్ వేసి మ్యాచ్ ప్రా రంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని జట్టు సభ్యులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ సుజాత శ్రీరాములు ఎంపీపీ నజీమ్ ఉనిషాబేగం , జెడ్పీ టీసీ పద్మమ్మ , ధరూరు మండల పార్టీ ట్రెజరీ గాళ్ల ఆనం దరెడ్డి టీఆర్ఎస్ జిల్లా సమన్వయకర్త కేశన్న, రాఘవేంద్ర, రైతు సమన్వయసమితి గ్రామఅధ్యక్షుడు ఎం. తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన

ఊట్కూర్ : ప్రధానమంత్రి జీవనజ్యోతి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రయోజనాలపై మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీజీవీబీ బ్యాంకు వారు ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధాన మం త్రి సురక్ష బీమా యోజనపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌మాలి పటేల్ రవీందర్ రెడ్డి , బ్యాంక్ అధికారులు,సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

- సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్



ధరూర్ : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ అన్నారు. మొద టిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇస్తామని, రెండోసారి పట్టుబడితే జైలుకు పంపుతామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ కే సృజన ఆదేశాలు మేరకు శుక్రవారం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 23మంది తోపాటు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారికి గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర ఆధ్వర్యంలో సాయుధ దళ డీఎస్పీ ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మద్యం తాగి వాహనం నడిపే వారు అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు. ప్రయాణంలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా 100 కి సమాచారం అందించాలని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి శిక్షలు కూడా కఠినంగా ఉంటాయని తెలిపారు.మైనర్లు వాహనాలు నడిపితే మొదటిసారిగా కేసులు నమోదు చేస్తామని, మరోమారు పట్టుబడితే మైనర్ తల్లిదండ్రులు, వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 18ఏండ్లు పైబడి డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలను నడపాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన వారు క్రమశిక్షణతో మెలగాలని జరిమానా విధిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఉన్నాయని, కంట్రోల్‌రూం నుంచి నిరంతర పర్యవేక్షణ ఉం టుందని పేర్కొన్నారు. వాహనదారులు విధిగా టాఫిక్ నిబంధనలు పాటిం చాల న్నారు. అదేవిధంగా సైలెన్సర్లు మార్చి పట్టణంలో పెద్దగా శబ్దాలు చేస్తున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో .. జెడ్పీ చైర్‌పర్సన్



ధరూరు : గద్వాల పట్టణంలోని కేఎస్ పంక్షన్ హాలో మాజీ ఎంపీ మంద జగన్నాథం సోదరుడు మంద చార్లెస్ మరియమ్మల కుమారుడు రాజు కుమార్ వివాహ వేడుకల్లో జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ.. గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందా శ్రీనాథ్‌లు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ



ఊట్కూర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసీం , జెడ్పీటీసీ అశోక్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి , అరవింద్‌కుమార్ , లక్ష్మారెడ్డి, శేఖర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భూములకు బహిరంగ వేలం

ఉండవల్లి : వక్ఫ్‌బోర్డ్ భూముల్లోనే బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తాహసీల్దార్ వీరభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో భూములను దక్కించుకున్న వారు సంవత్సరం పాటు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పుల్లూరు శివారులోని సర్వే నంబర్ 163 లో 62.37 ఎకరాలు భూమిపైన సర్వే నంబరు 520లో 21.30 కుంటల భూమికి సర్వేనెంబర్ 523లో 7.35 ఎకరాలకు మొత్తం 92.22 ఎకరాలకు వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా పదివేలు డిపాజిట్ చేసి పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. వేలంలో నెగ్గిన వారు డబ్బులు మొత్తం చెల్లించి అగ్రిమెంటు రాసుకోవాలని సూచించారు. ఈ వేలం నిర్వహణ, రద్దు చేసే అధికారాలు తాహసీల్దార్‌కు ఉంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బోర్డు హైదరాబాద్ వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వివరించారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాచర్లలో 'కంటివెలుగు'

గట్టు : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకూ.. గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల సర్పంచ్ పీజీ సిద్ధిరామప్ప హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత , వార్డు మెంబర్లు, సెక్రటరీ, ఆశా వర్కర్లు, హెల్త్ స్టాఫ్ ఆప్తమిటిస్ట్,బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు , మహిళలు , యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మరంగా పూడికతీత పనులు



ధన్వాడ : మండలంలోని పాత పల్లి గ్రామంలో చెరువు మట్టిపూడిక తీత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు ఉదయం 7గంటలకు చేరుకొని మధ్యాహ్నం వరకు ఇళ్లకు చేరుకుంటున్నారు.ఈ సంవత్సరం వర్షాకాలంలో చెరువులో ఎక్కువ నీరు నిల్వ చేసేందుకు భారీ మొత్తంలో మట్టి పూడికతీత పనులు చేపట్టారు. దీంతో పాతపల్లి గ్రామస్తులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పనుల ప్రగతిని మేట్లు ,మండల అధికారులకు నివేదికలు సమర్పించి కూలీలకు సగటు వేతనం పడేవిధంగా కృషి చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా

ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లిలో మిషన్ భగీరథ నీటి సరఫరా లేని ఏరియాలో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించడం జరుగుతుందని సర్పంచ్ సుమంగళ తెలిపారు. గ్రామంలో నీటి ఎద్దడి నివా రణకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని బోరుకు మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు

31న రేషన్ బియ్యం వేలం

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో పట్టుబడ్డ రేషన్ బియ్యానికి ఈ నెల 31వ తేదీన వేలం వేస్తు న్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు రూ.5000 లు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొ నాలని కోరారు. మొత్తం 148 క్విం టాళ్ల బియ్యానికి వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు మండల స్టాక్ పాయింట్ దగ్గర బియ్యం పరిశీలించవచ్చునని సూ ఈ సందర్భంగా ఆయన సూచించారు.